


www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 109 — రంగారెడ్డి — బుధవారం 16 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వేల:4/రూ

## ఎర్రవల్లి కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

- నిందితుల అరెస్టుపై తాత్కాలిక బ్రేక్
- నోటీసులతోనే దర్యాప్తు కొనసాగించాలని సూచన
- సుప్రీంకోర్టు మార్గదర్శకాలపై ధర్మాసనం ప్రస్తావన
- పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం




**హైదరాబాద్, సెప్టెంబర్ 15.**
ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదానికి సంబంధించిన కేసులో తెలంగాణ ప్రభుతా ్వనికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయరాదని ధర్మాసనం స్పష్టమైన ఆదేశ ాలు జారీ చేసింది. నిందితులకు నోటీసులు జారీ చేసి, చట్టపరమైన విధానాలకు అను గుణంగా దర్యాప్తు కొనసాగించాలని పోలీసులను ఆదేశించింది. కేసు విచారణ స ందర్భంగా పోలీసుల చర్యలపై కోర్టు పలు ప్రశ్నలు లేవనెత్తింది. మంగళవారం జరిగిన విచారణలో కేసు స్వభావం, నవె ాదు చేసిన సెక్షన్లపై ధర్మాసనం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఏడేళ్లలోపు



# తెలంగాణ అభివృద్ధికి సహకరించండి

- సీఎం రేవంత్ రెడ్డి.
- ఆగా ఖాన్ ఫౌండేషన్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి
- విద్య, వైద్యం, పర్యాటక రంగాల్లో భాగస్వామ్యంపై చర్చ
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును వివరించిన ముఖ్యమంత్రి
- గ్లోబల్ సమ్మిట్‌కు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, సెప్టెంబర్ 15,**
తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ మరింత భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలోని విద్య, వైద్యం, పర్యాటక రంగాల అభివృద్ధిలో కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. భారత పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన ఆగా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్ హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5తో తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో ఆగా ఖాన్ ఫౌండేషన్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి గుర్తు చేశారు. హైదరాబాద్ నగరంతో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న చారిత్రక అనుబంధాన్ని ప్రస్తావిస్తూ ఫౌండేషన్ సేవలను ప్రశంసించారు. తెలంగాణ వారసత్వ సంపద పరిరక్షణలో ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. శాసనమండలి భవనం, కుతుబ్ షాహీ సమాధుల పునరుద్ధరణలో ఫౌండేషన్ అందించిన



## తెలుగు రాష్ట్రాలకు 5 లక్షల ఇళ్ల వరం

- పీఎంఏవై కింద అదనపు కేటాయింపులు
- ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షల ఇళ్లు
- తెలంగాణకు 2 లక్షల ఇళ్ల మంజూరు
- పేదల సొంతింటి కలకు కేంద్రం చేయూత

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15.**
ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు కేంద్ర ప్రభు త్వం శుభవార్త అందించింది. ప్రధాన మ ంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద తెలు గు రాష్ట్రాలకు అదనంగా మరో 5 లక్షల ఇళ్లను మంజూరు చేసింది. ఇప్పటికే కేటాయిం చిన ఇళ్లకు అదనంగా ఈ కొత్త కేట ాయిం పులు చేయడం విశేషం. ఇందులో ఆంధ్రప్ర దేశ్‌కు 3 లక్షల ఇళ్లు, తెలంగాణకు 2 లక్షల ఇ ళ్లు కేటాయించినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రక టిం చింది. ఈ నిర్ణయంతో రెండు రాష్ట్రాల్లోని లక ్షలాది పేద కుటుంబాలకు సొంతింటి కల మరింత చేరువ కానుంది.ప్రధానమంత్రి ఆ ఎ ాస్ యోజన దేశవ్యాప్తంగా నిరుపేదలకు పక్కా గృహాలను లక్ష్యంతో అమలవుతోంది.

## యుద్ధాల ప్రభావంపై కేఏ పాల్ ఆందోళన

- పెరుగుతున్న ధరలపై తీవ్ర వ్యాఖ్యలు
- పేద, మధ్యతరగతిపై భారం పెరిగిందన్న నేత
- ప్రపంచ శాంతితోనే సమస్యలకు పరిష్కారమని అభిప్రాయం
- సెప్టెంబర్ 28న శాంతి కార్యక్రమం నిర్వహణ



## నెలాఖరులోపు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం

- పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యమన్న పీసీసీ చీఫ్
- కార్యకర్తలకు ప్రాధాన్యం ఇచ్చామన్న వ్యాఖ్య
- కాంగ్రెస్ విజయానికి సమష్టి కృషి అవసరమని పిలుపు



## ఉపరాష్ట్రపతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

- సెప్టెంబర్ 17న హైదరాబాద్‌కు రానున్న సి.పీ. రాధాకృష్ణన్
- తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న ఉపరాష్ట్రపతి
- అధికారులతో సమీక్ష నిర్వహించిన ప్రధాన కార్యదర్శి
- పరేడ్ గ్రౌండ్‌లో కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరం



## కాంగ్రెస్ పాలనపై బీజేపీ విమర్శలు

- అవినీతికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తాం
- విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తామన్న నేతలు
- సేవా సంకల్ప కార్యక్రమాల సన్నాహాల సమీక్ష
- సెప్టెంబర్ 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు
- తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు



హైదరాబాద్, సెప్టెంబర్ 15.
కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రాహుల్ గాంధీ చెబుతున్న “ప్రేమ దుకా ణం” భావన అవినీతి ఖజానాగా మారిపోయిందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు విమర్శి ంచారు. యువతను మోసం చేస్తూనే కుల, మత రాజకీయాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. తెలంగా ణలో జరుగుతున్న అవినీతికి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ నిర ంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల విషయంలో భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రామచందర్ రావు తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగాలు, విద్యా అవకాశాల విషయంలో యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకో



## ఎస్సీ, ఎస్టీ సంక్షేమంపై సమీక్ష

- విద్య, గురుకులాలు, స్వయం ఉపాధిపై భట్టి దృష్టి
- రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు ఆదేశాలు
- గురుకులాల్లో నాణ్యమైన ఆహారం, విద్యపై ప్రత్యేక చర్యలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



## హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ రద్దుకు సీఎం ఆదేశం

**అమరావతి, సెప్టెంబర్ 15.**
గతంలో తీసుకున్న హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌ను రద్దు చేయాలని సీఎం చంద్రబాబు అధిక ారులను ఆదేశించారు. కొత్త పెన్షన్ మంజూ రుకు ముందే ఇది పూర్తి కావాలని స్పష్టం చేశారు.రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇళ్లు, ఇతర పథకాల కోసం పలువురు కుటుంబం నుంచి విడిపోతున్నారని, ప్రభుత్వం రూల్స్ ఫ్యామిలీ లను విభజించేలా ఉండకూడదని చెప్పారు.
కుటుంబ సభ్యుల వివరాలను ప్రభుత్వ రికార్డుల్లో ఒకే యూనిట్‌గా అనుసంధానించడమే హౌస్ హోల్డ్ మ్యాపింగ్.చాలామంది ఉద్యోగ , ఉ పాధ్యాయులు కూడా వాళ్ళ తల్లిద ండ్రు లను విడిగా చూపిస్తూ రేషన్ కార్డులు , సా వ ాజిక పింఛన్లు పొందిన సందర్భం కూడా



### సొంతింటి కల సాకారం చేయడమే

## ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- 2029 నాటికి అందరికీ సొంతిల్లు
- హౌసింగ్ ఫర్ ఆల్ అమలుపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్ల పూర్తి లక్ష్యం
- పీఎం ఆవాస్ యోజన, పీఎం జన్‌మన్ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశం

## కొదాడ్ మెగా ఉద్యోగ మేళాపై మంత్రి సమీక్ష

- సెప్టెంబర్ 19న కొదాడ్‌లో భారీ ఉద్యోగ మేళా
- 300 సంస్థల భాగస్వామ్యానికి ఏర్పాట్లు
- 3,500కు పైగా ఉద్యోగ అవకాశాల లక్ష్యం
- గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు చేరువ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



# నెలాఖరులోపు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం

- పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యమన్న పీసీసీ చీఫ్
- కార్యకర్తలకు ప్రాధాన్యం ఇచ్చామన్న వ్యాఖ్య
- కాంగ్రెస్ విజయానికి సమష్టి కృషి అవసరమని పిలుపు



**హైదరాబాద్, సెప్టెంబర్ 15.** తెలంగాణ కాంగ్రెస్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామక ప్రక్రియను ఈ నెలాఖరులోపు పూర్తి చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. రెండేళ్లుగా పీసీసీ అధ్యక్షుడిగా తన ప్రయాణం ఎంతో ఉత్సాహంగా, సంతృప్తికరంగా సాగిందని పేర్కొన్నారు. పార్టీని బూత్ స్థాయి వరకు బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలకు భరోసా కల్పించగలిగామని అన్నారు. పార్టీ బలోపేతంలో అందరి సహకారం కీలక పాత్ర పోషించిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు మంచి సమన్వయం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని, అభిప్రాయ భేదాలు సహజమైనవేనని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో భిన్నాభిప్రాయాలు వచ్చినప్పటికీ వాటిని అదే రోజులో పరిష్కరించుకున్నామని చెప్పారు. పార్టీ వ్యవహారాల్లో సీఎం ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని, పార్టీ మరియు ప్రభుత్వ కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగామని వివరించారు.రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చూడడమే తమ లక్ష్యమని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ లేకుంటే తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాల్లో 17 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకునేలా కృషి చేస్తామని చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దేశవ్యాప్తంగా కుల సర్వే అమలు చేస్తామని వెల్లడించారు.తెలంగాణలో నిర్వహించిన కుల సర్వే ద్వారా నిజమైన సామాజిక న్యాయం సాధ్యమైందని ఆయన అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా కుల సర్వేను శాస్త్రీయంగా నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వం కుల సర్వే అంశాన్ని నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు.పార్టీ నిర్మాణంలో కొత్త విధానాలను అమలు చేశామని మహేష్ కుమార్ గౌడ్ వివరించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపికలో పారదర్శక విధానాన్ని అనుసరించామని తెలిపారు. ఢిల్లీ నుంచి అబ్జర్వర్లను పంపించి సమీక్ష నిర్వహించిన తర్వాతే డీసీసీ అధ్యక్షులను ప్రకటించామని చెప్పారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులోనూ డీసీసీ అధ్యక్షుల అభిప్రాయానికి ప్రాధాన్యం ఉంటుందని వెల్లడించారు.సొసైటీ నియామకాల విషయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుల నిర్ణయానికే అధిక ప్రాధాన్యం ఇచ్చామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కార్యకర్తల అభిప్రాయాలు ప్రతిబింబించేలా నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. నామినేటెడ్ పదవుల భర్తీలో కూడా డీసీసీ అధ్యక్షుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటున్నామని చెప్పారు. క్రమశిక్షణ విషయంలో పార్టీ కఠినంగా వ్యవహరిస్తుందని, హద్దులు దాటిన వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకాలతో పార్టీ సంస్థాగత వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ అభివృద్ధికి సహకరించండి



**హైదరాబాద్, సెప్టెంబర్ 15,** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ మరింత భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలోని విద్య, వైద్యం, పర్యాటక రంగాల అభివృద్ధిలో కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. భారత పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన ఆగా ఖాన్ ఫౌండేషన్ చైర్మన్ హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5తో తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో ఆగా ఖాన్ ఫౌండేషన్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి గుర్తు చేశారు. హైదరాబాద్ నగరంతో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న చారిత్రక అనుబంధాన్ని ప్రస్తావిస్తూ ఫౌండేషన్ సేవలను ప్రశంసించారు. తెలంగాణ వారసత్వ సంపద పరిరక్షణలో ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. శాసనమండలి భవనం, కుతుబ్ షాహీ సమాధుల పునరుద్ధరణలో ఫౌండేషన్ అందించిన సహకారాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.హైదరాబాద్ నగర పునర్నిర్మాణంలో భాగంగా చేపడుతున్న మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రి వివరించారు. మూసీ నది తీరాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తూ రాత్రి వేళ ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలోని చారిత్రక సిటీ కళాశాల, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో ఫౌండేషన్ సహకారం అందించాలని కోరారు. ఉస్మానియా ఆసుపత్రికి గోషామహల్‌లో కొత్త భవనం నిర్మిస్తున్నామని, ప్రస్తుతం ఉన్న భవనాన్ని వారసత్వ కట్టడంగా సంరక్షించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. చారిత్రక కట్టడాల పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆగా ఖాన్ ఫౌండేషన్ భాగస్వామ్యం రాష్ట్రానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ ప్రపంచ సదస్సుకు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సదస్సుకు వందకు పైగా దేశాల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంపై ఆసక్తి వ్యక్తం చేసిన ప్రిన్స్ రహీమ్‌కు, 30 వేల ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో పూర్తిగా కాలుష్య రహిత నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. సింగపూర్‌కు చెందిన సంస్థ ఫ్యూచర్ సిటీ ప్రధాన ప్రణాళికను రూపొందిస్తోందని, దాదాపు 15 వేల ఎకరాల్లో హరిత ప్రాంతాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. 2047 నాటికి దేశ స్థూల దేశీయోత్పత్తిలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న ల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు, ఉన్నతాధికారులు, ఆగా ఖాన్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొదాడ్ మెగా ఉద్యోగ మేళాపై మంత్రి సమీక్ష

**సూర్యాపేట, సెప్టెంబర్ 15.**కోదాడలో ఈ నెల 19న నిర్వహించనున్న మెగా ఉద్యోగ మేళా ఏర్పాట్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉద్యోగ మేళా నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను అధికారులతో చర్చించి ఏర్పాట్ల పురోగతిని పరిశీలించారు. యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ మేళాలో దాదాపు 300 సంస్థలను ఒకే వేదికపైకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. వివిధ రంగాలకు చెందిన సంస్థలు పాల్గొని ఉద్యోగార్థులకు ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూస్తున్న యువతకు ఈ మేళా ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు.

## మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని కన్నుమూత



**విశాఖపట్నం సెప్టెంబర్ 15.**ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని(56) గుండెపోటుతో విశాఖలోని తన నివాసంలో కన్నుమూశారు. గత ప్రభు త్వ హయాంలో ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేశారు. ఏలూరు నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. కాగా నాని పూర్తిపేరు కాళీకృష్ణ శ్రీనివాస్.

## ఉపరాష్ట్రపతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు



**హైదరాబాద్, , సెప్టెంబర్ 15.**

సెప్టెంబర్ 17న హైదరాబాద్ నగరంలో జరగనున్న రాష్ట్ర ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై మ ంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల కార్యదర్శులు, పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు ఉపరాష్ట్రపతి హైద ̆రాబాద్‌కు రానున్నారని తెలిపారు. పర్యటన సందర్భంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశిం చారు.ఉపరాష్ట్రపతి సెప్టెంబర్ 17న ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్ చేరుకుని, ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సంబంధించిన వేదిక, భద్రత, రవాణా, వైద్య సేవలు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై సమగ్ర కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు. కార్య్ర కమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## పత్రికా ప్రకటన

నేను అనగా ర్యాకల సంతోష భర్త శ్రీనివాస్ నివాసం తాజ్పూర్ గ్రామం, భువనగిరి మండలం, యాదాద్రి జిల్లా నా యొక్క లింకు డాక్యుమెంట్ నెంబర్ **4422/2018** గలవి తాజ్ పూర్ నుండి అనంతారం రోడ్డు మార్గంలో మిస్ అయ్యాయి ఇట్టి డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో సంప్రదించగలరు.

సెల్ 9948694445

## యుద్ధాల ప్రభావంపై కేఏ పాల్ ఆందోళన

**విజయవాడ, సెప్టెంబర్ 15,** ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాల ప్రభావంతో నిత్యావసర వస్తువులు, ఇంధన ధరలు అదుపు తప్పి పెరుగుతున్నాయని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ దేశాల మధ్య నెలకొన్న ఘర్షణలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, దాని ప్రభావం సామాన్య ప్రజల జీవితాలపై స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచంలో చోటుచేసుకున్న అనేక యుద్ధాల ప్రభావం కోట్లాది మంది ప్రజలపై పడుతోం దని ఆయన అన్నారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరిగిన 58 యుద్ధాల ప్రభావం దాదాపు 200 దేశాల్లో నివసిస్తున్న 850 కోట్ల మంది ప్రజలపై పడిందని కేఏ పాల్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ ఏడాది ఫిబ్రవరి చివరి నుంచి కొనసాగుతున్న అమెరికా-ఇరాన్ సైనిక ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ సరఫరా వ్యవస్థ తీవ్ర ఒత్తిడికి గురైందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచ వాణిజ్య మార్గాలు, ఇంధన రవాణా వ్యవస్థలు ప్రభావితమవడంతో ధరలు భారీగా పెరుగుతున్నాయని వివరించారు. మార్కెట్లో గతంలో రూ.100కు లభించిన వస్తువులు ప్రస్తుతం రూ.200 నుంచి రూ.300 వరకు విక్రయించబడుతున్నాయని కేఏ పాల్ తెలిపారు. అలాగే పెట్రోల్, గ్యాస్ ధరలు కూడా గణనీయంగా పెరిగి వినియోగదారులపై అదనపు భారం మోపుతున్నాయని చెప్పారు. ఇంధన వ్యయాలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు అధికమై, దాని ప్రభావం అన్ని రకాల వస్తువుల ధరలపై పడుతోందని వివరించారు.

## కాంగ్రెస్ పాలనపై బీజేపీ విమర్శలు

**హైదరాబాద్, సంక్రాంతి న్యూస్, సెప్టెంబర్ 15.**

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రాహుల్ గాంధీ చెబుతున్న "ప్రేమ దుకాణం" భావన అవినీతి ఖజానాగా మారిపోయిందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు విమర్శించారు. యువతను మోసం చేస్తూనే కుల, మత రాజకీయాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతికి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల విషయంలో భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రామచందర్ రావు తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగాలు, విద్యా అవకాశాల విషయంలో యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజల సమస్యలను ఎత్తిచూపుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు.భారతీయ జనతా యువ మోర్చా కార్యకర్తలతో కలిసి సేవా సంకల్ప కార్యక్రమానికి సంబంధించిన సన్నాహాలను సమీక్షించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణకు అవసరమైన కార్యాచరణపై చర్చించినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు చేరువ కావాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన "పౌరుడే దైవం" అనే సేవా స్ఫూర్తితో సెప్టెంబర్ 17 నుంచి తెలంగాణ వ్యాప్తంగా విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలోని వివిధ వర్గాలకు సేవలు అందించడంతో పాటు ప్రజల్లో సేవా భావాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తామని చెప్పారు.

## ఎస్సీ, ఎస్టీ సంక్షేమంపై సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబర్ 15.** ప్రజాభవన్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల పనితీరు, విద్యా కార్యక్రమాలు, గురుకులాల నిర్వహణ, స్కాలర్‌షిప్‌లు, స్టడీ సర్కిళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలుపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళవారం ఉన్నతాధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, సంక్షేమంతో పాటు విద్యా అభివృద్ధి ద్వారా సామాజిక పురోగతి సాధించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణలో ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా ప్రమాణాల పెంపుతో పాటు మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**అమరావతి, సెప్టెంబర్ 15.** రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి 2029 నాటికి సురక్షితమైన, శాశ్వతమైన సొంత ఇల్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న "హౌసింగ్ ఫర్ ఆల్" కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం గృహ నిర్మాణ శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో గృహహీన కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ్, పీఎం జన్‌మన్ సహా వివిధ పథకాల కింద చేపట్టాల్సిన గృహ నిర్మాణాలను వచ్చే నెలలోగా పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను వేగంగా ప్రారంభించి నిర్దేశిత గడువుల్లో పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లాలో పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ లక్ష్య సాధనకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం 2027 మార్చి నాటికి మొత్తం 5.52 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.

## మట్టి గణపతులతోనే ప్రకృతి పరిరక్షణ - ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు స్వస్తి పలకాలి: బీజేపీ ఎండోమెంట్ సెల్



**వార్త మిర్రర్,శంకర్ పల్లి, సెప్టెంబర్ 15:** వరాలిచ్చే దేవుడిని విషాన్నిచ్చే కెమికల్స్ తో తయారు చేయడం ఏ ఆచారమని బీజేపీ ఎండోమెంట్ సెల్ ధార్మిక రంగారెడ్డి జిల్లా జాయింట్ కన్వీనర్ నరేష్ కుమార్ ప్రశ్నించారు.శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం భక్తులకు ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు."గత 60 ఏళ్లుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్, విషపూరిత రసాయన రంగులతో వినాయక విగ్రహాలు తయారు చేయడం వల్ల చెరువులు, ప్రకృతి కలుషితమవుతున్నాయి. ఇది సనాతన సంస్కృతికి విరుద్ధం. మన పూర్వీకులు పుట్టమట్టి, నదీ ఒండ్రు మట్టితోనే విగ్రహాలు చేసేవారు" అని అన్నారు.శంకర్ పల్లికి చెందిన ఆవసల యాదగిరి లాంటి సనాతన శిల్ప కళాకారులు లాభాపేక్ష లేకుండా మట్టి విగ్రహాలు తయారు చేసి ఇచ్చేవారని, ఆయన మరణంతో ఆ కళ అంతరించిపోవడం బాధాకరమన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని మట్టి విగ్రహ కళాకారులను ప్రభుత్వాలు గుర్తించి ప్రోత్సహించాలని, భక్తులంతా మట్టి గణపతులనే పూజించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ సభ్యులు వైభవ్, నర్సింహారెడ్డి, మధు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిబినగర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన- జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్




**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ బిబినగర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి, పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ పరిసరాలు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను తనిఖీ చేసి, రికార్డుల నిర్వహణలో క్రమశిక్షణ, కేసుల దర్యాప్తులో నాణ్యత, పెండింగ్ కేసుల త్వరిత పరిష్కారం, ప్రజల ఫిర్యాదులపై తక్షణ స్పందన వంటి అంశాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో ఎస్పీ నేరుగా మాట్లాడి, ప్రతి ఒక్కరి విధులు, బాధ్యతలు, రోజువారీ కార్యాచరణ గురించి అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో అప్రమత్తత, సమన్వయం, బాధ్యతాయుతమైన పనితీరు, ప్రజల పట్ల మర్యాదపూర్వక వైఖరిని పాటించాలని సూచించారు.అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచడంతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన పోలీసింగ్ సేవలు అందించేలా ప్రతి అధికారి, సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశించారు.ఈ ఆకస్మిక తనిఖీ సందర్భంగా బిబినగర్ ఎస్‌హెచ్ఓ ప్రభాకర్ రెడ్డి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది హాజరయ్యారు

## కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాధ పాఠశాల విద్యార్థులకు అల్పాహార వితరణ

### - మీ జీవితంలోని ప్రతి శుభ సందర్భాన్ని సేవా కార్యక్రమం గా మార్చాలి- డా, కపిల్ కుమార్ అగర్వాల్



**వనస్థలిపురం మన వార్త మిర్రర్ ప్రతినిధి** వనస్థలిపురం అనాధ పాఠశాలలో చొక్కారపు మాధవి గారి జన్మదిన పురస్కరించుకొని, కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ మీ జీవితంలోని ప్రతి శుభ సందర్భాన్ని సేవా కార్యక్రమంగా మార్చి అవసరమైన అనాధలకు, అభాగ్యులకు, వృద్ధులకు, నిరుపేదలకు సహాయం చేయాలని కోరారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవారు మా సేవా సమితి సంప్రదించాలని కోరారు. ఫోన్ నెంబర్ 8106876999

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి...

### - జిల్లా ఉప వైద్యాధికారి డా.ఎన్.శ్రీనివాస్



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 15** సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ .శ్రీనివాస్ అన్నారు.. మంగళవారం వద్దేలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జ్వర పిడితులను గుర్తించి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పారిశుద్ధ్యం, క్లోరినేషన్ కార్యక్రమాలపై పంచాయతీ సిబ్బందితో కలిసి పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యుధికారి డాక్టర్ సతీష్, సర్పంచ్ బండారి మానస, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శ్రీ నాగభూషణ భక్త సమాజం 78,వ గణపతి నవరాత్రి ఉత్సవాలు

### - పూజలో పాల్గొన్న--తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనంజయ గౌడ్.



**నాగోల్ మన వార్త మిర్రర్ ప్రతినిధి** నాగోల్ గ్రామం శ్రీ నాగభూషణ భక్త సమాజం ఆధ్వర్యంలో 78వ, గణేష్ ఉత్సవములు. నిర్విరామముగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బద్దం ధనంజయ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 78, సంవత్సరాలు గణేష్ నవరాత్రి ఉత్సవాలు గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహిస్తున్నట్టు, గత 30,సంవత్సరాలుగా మా తండ్రి కీర్తిశేషులు బద్దం బాలరాజ్ గౌడ్, జ్ఞాపకార్థం వినాయకుని ప్రతిమను అందజేయడం అదృష్టంగా భావిస్తున్నానని అంతేకాక నాగోల్ గ్రామంలో మరియు చుట్టుపక్క గ్రామాల్లో గణేష్ మండపాలకు, అన్న ప్రసాద వితరణ నిర్వహించడం సంతోషంగా భావిస్తున్నానని వారు తెలుపుతూ.గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న గ్రామం ప్రజలకు విఘ్నాలను తొలగించి, విజయాలను ప్రసాదించే శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ.. భక్తి శ్రద్ధలతో గణనాథుడిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం ప్రతి ఇంట సుఖసంతోషాలు, ఆరోగ్య, ఐశ్వర్యంతో ప్రతి ఇల్లు కళకళలాడాలని కోరుకుందాం. దేవదేవుడు శ్రీ గణేశుని కృపతో ప్రతి అడుగులో విజయం చేకూరాలని... ప్రతి ఇంటా ఆనందం ఐశ్వర్యం... ప్రతి హృదయంలో శాంతి ప్రశాంతత కలగాలి. మనసారా శ్రీ విఘ్నేశ్వరుని కోరుకుంటున్నట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నాగభూషణ భక్త సమాజం కమిటీ సభ్యులు బద్దం సత్యనారాయణ గౌడ్,నాగభూషణ భక్త సమాజం సభ్యులు గ్రామ పెద్దలు సంఖ్యలో పాల్గొన్నారు.

# భూపతిపూర్ లో నాలుగవ గిరి ప్రదీక్షణ కార్యక్రమం



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 15:** ప్రతీ నెల స్వాతి నక్షత్రం రోజు భూపతిపూర్ నక్కల గుట్ట నరసింహ స్వామీ దేవాలయ గిరిప్రదక్షిణ నిర్వహణ అర్చకులు కాకుస్తం వెంకట రమణ వెంకట కృష్ణ నిర్వహిస్తారని గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు భక్త బృందం తెలిపారు. స్వయంభుగా వెలసి భక్తుల కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చుతున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి అవతార స్వాతి నక్షతం మంగళవారం రోజు భక్తులు గోవింద నామంతో నినాదాలతో గిరిప్రదక్షిణ చేసారు. గిరిప్రదక్షిణ వ్యవస్థాపకులైన గ్రామ వాస్తవ్యులు గోనె రాములు యాదవ్ భక్తులు కలిసి ధర్మగ్రంథాలను తలపై ఎత్తుకుని శ్రీ లక్ష్మీనారసింహ స్వామి వారి గుట్ట చుట్టు నాలుగవ గిరిప్రదక్షిణ చేసారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కాకుస్తం వెంకటరమణ, కాకుస్తం వెంకట కృష్ణ మాట్లాడుతూ భక్తుల అభీష్టం మేరకు ప్రతి నెలకు ఒక సారి వచ్చేస్వాతి నక్షత్రం రోజు గిరిప్రదక్షిణ చేపట్టాలని నిర్ణయించామని, భగవత్ కార్యాన్ని భగవంతుడే చేయించుకుంటున్నాడని అన్నారు. గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు యాదవ్ మాట్లాడుతూ శ్రీ కొండగట్టు గిరిప్రదక్షిణ ప్రారంభైన నుండి ప్రతీసారి పాల్గొనడం ద్వారా స్వగ్రామమైన భూపతిపూర్ లో శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి గిరిప్రదక్షిణ కూడా చేపట్టాలనే సంకల్పం రావడంతో దేవుడి అనుగ్రహం తో తేది: 25/06/2026 న పరాభవనామ సంవత్సరం జ్యేష్ఠ శుక్లపక్షం స్వాతి నక్షత్రం రోజు భక్తులతో కలిసి మొదటి గిరిప్రదక్షిణ చేయడం జరిగిందని అన్నారు.ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతతో సర్వసంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. గిరిప్రదక్షిణ కి భక్తులు తరలివచ్చి శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి అనుగ్రహం పొందాలని అర్చకులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రం మహేందర్ -భావన, అర్చకులు వెంకట కృష్ణా, నాయకులు జక్కుల సాగర్,క్యాతం రాజారెడ్డి, నారాయణ,మల్లయ్య, నర్సారెడ్డి, అనిల్, సంతోష్,శ్రీనివాస్, వెంకటాద్రి, అశోక్,మహిళలు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవం

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 15** జగిత్యాల జిల్లా రాయికల్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం మంగళవారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో ఘనంగా నిర్వహించారు. విద్యారంగంలో అంకితభావంతో సేవలందిస్తూ, విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేసిన 28 మంది ఉపాధ్యాయులను, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ లను సత్కరించి పురస్కారాలు సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున యంపిడివో బి.చిరంజీవి, యం.పి.ఓ.సుష్మ,మున్సిపల్ కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, నాయకులు తురగ శ్రీధర్, యంఇఓ శ్రీపతి రాఘవులు హాజరయ్యారు. రాయికల్ మండల విద్యారంగంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను వారు అభినందించారు. మండలాన్ని విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల నిబద్ధత, కృషి, సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాలను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులకు పలువురు అభినందనలు తెలిపారు.

**అయోధ్య పాఠశాలలో**

ఎం .శైలజ (ఎస్ ఏ తెలుగు) ,ఈ. విజయలక్ష్మి ఎస్.జి.టి ల కు మండల ఉత్తమ ఉపాధ్యాయినిలు గా, ఎండీ రాజ్ మహమ్మద్ కు మండల ఉత్తమ రిసోర్స్ పర్సన్ గా ప్రశంస పత్రం, అవార్డ్ ఆందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులు గా అవార్డు అందుకున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, స్థానిక నాయకులు అభినందించారు.






# ఉద్యమకారుల ఎఫ్ఐఆర్ రికార్డుల డేటా అందించాలి

### - డీజీపీ సి.వి. ఆనంద్‌కు తెలంగాణ ప్రభుత్వ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ వినతి




**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 15:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, స్వరాష్ట్ర సాధన కోసం జరిగిన వివిధ దశల పోరాటాల్లో అక్రమ కేసులు, అరెస్టులు, జైలు శిక్షలు ఎదుర్కొన్న ఉద్యమకారుల వివరాలను సమగ్రంగా సేకరించే ప్రక్రియలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు మోతె శోభన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్‌ను డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు, కేసుల వివరాలు, అరెస్టులు, రిమాండ్, జైలు శిక్షలకు సంబంధించిన పోలీసు రికార్డులు, అందుబాటులో ఉన్న డేటాను కమిటీకి అందజేయాలని డీజీపీని కోరారు. ఉద్యమంలో పాల్గొన్న నిజమైన ఉద్యమకారులను గుర్తించేందుకు పోలీసు శాఖ వద్ద ఉన్న అధికారిక రికార్డులు ఎంతో కీలకమని వారు వివరించారు.ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాలను గుర్తించి వారికి తగిన గౌరవం, గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ప్రక్రియలో భాగంగా సంబంధిత రికార్డుల సేకరణ అవసరమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.కమిటీ వినతిపై డీజీపీ సి.వి. ఆనంద్ స్పందిస్తూ, ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియకు పోలీసు శాఖ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సంబంధిత రికార్డుల సేకరణకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు అధికారులకు సూచనలు చేస్తామని డీజీపీ హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల చరిత్ర, వారి త్యాగాలు అధికారిక రికార్డుల్లో ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు తెలంగాణ ఉద్యమ చరిత్రను సజీవంగా అందించవచ్చని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

# కాప్రా ప్రెస్ క్లబ్ లో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- కాప్రా ప్రెస్ క్లబ్‌లో వినాయక చవితి వేడుకలు
- ఆధ్యాత్మికతతో జర్నలిస్టుల ఐక్యత,స్ఫూర్తి



**కాప్రా, వార్తా మిర్రర్, సెప్టెంబర్ 15** :వినాయక చవితి నవరత్రోత్సవాలను పురస్కరించుకుని కాప్రా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పూజా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నా యకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగకు ఆధ్యాత్మికంగానే కాకుండా సాంస్కృతికంగా కూడా ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. విఘ్నేశ్వరుడిని జ్ఞానం, విజ్ఞానానికి ప్రతీకగా భావిస్తామని, జీవితంలో ఎదురయ్యే విఘ్నాలను తొలగించి సుఖ సంతోషాలు, ఐశ్వర్యం, ఆయురారోగ్యాన్ని ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా సమాజంలో సానుకూలత, ఐక్యత, సోదరభావం పెంపొందేలా ప్రతి ఒక్కరూ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. పాత్రికేయులందరూ కలిసి ఒకే వేదికపై పూజా కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా పరస్పర ఆత్మీయత మరింత బలపడిందన్నారు. పూజా కార్యక్రమంలో భాగంగా వినాయకుడికి వివిధ రకాల పుష్పాలు, పండ్లు, ఉండ్రాళ్లు తదితర నైవేద్యాలను సమర్పించారు. సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించారు.భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కాప్రా సర్కిల్‌కు చెందిన పలువురు జర్నలిస్టులు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాప్రా ప్రెస్ క్లబ్ ప్రాంగణం భక్తి వాతావరణంతో కళకళలాడింది. వినాయక చవితి సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో జ్ఞానం, శ్రేయస్సు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, సమాజంలో శాంతి, ఐక్యత నెలకొనాలని ప్రెస్ క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, నేమూరి మహేష్ గౌడ్‌తో పాటు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మెరుగు చంద్ర మోహన్, సలహాదారులు బెలిదె అశోక్, ఎంపల్లి పద్మారెడ్డి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు శనిగరం అశోక్,మాజీ అధ్యక్షుడు పటేల్ నరసింహా, మాజీ కోశాధికారి యాటరాజు, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, ఉపాధ్యక్షులు యావాపురం రవి, గోవిందుకుంట్ల ఆంజనేయులు, కోశాధికారి రామచంద్ర మూర్తి, దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, సంయుక్త కార్యదర్శి డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఓ. నరసింహా, కీర్తి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా తొడుపునూరు బాలకృష్ణ, సీనియర్ జర్నలిస్టులు పలుగుల పవన్, బస్వంత్ రెడ్డి, సింగం రాజు, మమత తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా బంజారా అర్చక సంఘం అధ్యక్షుడిగా కిషన్ బావోజీ

**దేవరకొండ సెప్టెంబర్ 15 వార్త మిర్రర్:** ఉమ్మడి నల్గొండ జిల్లా బంజారా అర్చక సంఘం అధ్యక్షుడిగా నేనావత్ కిషన్ బావోజీ నియమితులయ్యారు. ప్రభుత్వ దేవదాయ ధర్మాదాయ శాఖ సలహాదారు స్థపతి ఎన్. వల్లి నాయగమ్, బంజారా అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జయరాం గురుస్వామి చేతుల మీదు గా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం రాష్ట్ర కార్యాలయంలో ప్ర మాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా కిషన్ బావోజీ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వహిస్తూ బంజారా అర్చక సంఘం ఆశయాలు, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తానన్నారు. బంజారా బావోజీలు, సాధు సంతులు, మహారాజులను సమన్వయం చేసుకుంటూ స



ంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు జయరాం గురుస్వామి, ఉమ్మడి నల్గొండ జిల్లా బంజారా బావోజీలకు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడా మైదానంలో సత్తా చాటేందుకు విద్యార్థులు సిద్ధం

- 16, 17 తేదీల్లో మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు




**దేవరకొండ సెప్టెంబర్ 15 వార్త మిర్రర్:** విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడమే లక్ష్యంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 16, 17 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి మాతృ నాయక్ తెలిపారు.స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బాలబాలికలకు అండర్--14, అండర్--17 విభాగాల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీ, గురుకుల, మోడల్ స్కూల్‌లతో పాటు ప్రైవేట్ పాఠశాలల అర్హత కలిగిన విద్యార్థులు పాల్గొనవచ్చు.ప్రతిభావంతులైన క్రీడాకారులను పెద్ద సంఖ్యలో పోటీలకు పంపించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను విద్యాశాఖ అధికారులు కోరారు. క్రీడలతో విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని మాతృ నాయక్ పేర్కొన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ కృషి

### తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే: జగదీశ్‌రెడ్డి



**దేవరకొండ సెప్టెంబర్ 15 వార్త మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.దేవరకొండ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ నాయక్ నివాసంలో నిర్వహించిన గిరిజన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. 500కు పైగా జనాభా ఉన్న తండాలను గుర్తించి గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు స్థానిక పాలనలో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించారని పేర్కొన్నారు.గిరిజనులు బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని కోరిన జగదీశ్‌రెడ్డి, ఈ నెల 17న అన్ని తండాల్లో కేసీఆర్‌కు పాలాభిషేకం నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భీల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనివాస కాలనీ లో నెలకొల్పిన గణపతి పూజలో కుటుంబ సమేతంగా పాల్గొన్న- నన్నూరి నర్సిరెడ్డి

**హయత్ నగర్ మన వార్త మిర్రర్ ప్రతినిధి**



హయత్ నగర్ శ్రీ శ్రీనివాస కాలనీలో నెలకొల్పిన గణనాధుని మండపంలో కుటు ంబ సమేతంగా పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నన్నూరి నర్సిరెడ్డి- లాస్య కుటుంబ సభ్యులు, ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ శ్రీ శ్రీనివాస కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం కాలనీ కుటుంబాలకు ఎంతో శుభ సూచిక మన అన్నారు, భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుని పూజలు నిర్వహిస్తే విజ్ఞాలను తొలగించి విజయాలను గణనాథుడు ప్రసాదిస్తాడని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస కాలనీ కమిటీ నాయకులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## అదనపు కట్నం వేధింపుల ఆరోపణలు.. బావిలో పడి యువతి మృతి



**డిండి, సెప్టెంబర్ 15 వార్త మిర్రర్:** డిండి మండలం ములా తండా గ్రామ శివారులో విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ భూమిలోని బావిలో పడి టేకులపల్లి నాగమణి (21) మృతి చెందింది. ఈ ఘటన సోమవారం మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో జరిగినట్లు సమాచారం.పోలీసుల వివరాల ప్రకారం.. నాగమణికి సుమారు 18 నెలల క్రితం టేకులపల్లి ఆంజనేయులుతో ప్రేమ వివాహం జరిగింది. వివాహ సమయంలో రూ.5 లక్షల నగదు, 6 తులాల బంగారం ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే వివాహం అనంతరం, ముఖ్యంగా గత రెండు నెలలుగా అదనపు కట్నం కోసం భర్త ఆంజనేయులు, అత్త యాదమ్మ, మామ వెంకటయ్య, నాయనమ్మ లక్ష్మమ్మ వేధించినట్లు మృతురాలి కుటుంబం ఆరోపించింది.అదనంగా ఒక ఎకరం వ్యవసాయ భూమి, 15 తులాల బంగారం, ఒక ప్లాట్, రూ.5 లక్షల నగదు తీసుకురావాలని వేధించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల ఈ విషయమై పెద్దల సమక్షంలో ఇరువర్గాల మధ్య చర్చ జరగగా, అనంతరం నాగమణిని తిరిగి భర్త ఇంటికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఆ తర్వాత నాగమణి బావిలో పడి మృతి చెందిన విషయం తెలియడంతో ఆమె తండ్రి అనిమోని వెంకటయ్య, బంధువులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# ఘనంగా హిందీ, ఇంజనీర్స్ దినోత్సవం




**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 15** లక్ష్య సాధనకు ఇప్పటి నుంచే కష్టపడి చదవాలని సర్పంచ్ తలారి నాగమణి సూచించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హిందీ దినోత్సవం... ఇంజనీరింగ్ డే నిర్వహించారు. మాతృ బాష తో పాటు హిందీలో మాట్లాడాలని విద్యార్థులకు సూచించారు. ఇంజనీరింగ్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలిచినా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు రాపర్తి నర్సయ్య ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్, నాయకులు గోపి రాజరెడ్డి, తలారి రాజేష్, సివిల్ ఇంజనీర్ గాలి రాజు, ఉపాధ్యాయులు కలవకోట కార్తీక్, వేముగంటి గిరిధర్, అంతడుపుల గంగరాజం, కొండూరి రజినీకాంత్ లు పాల్గొన్నారు.

## దావనపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారం పై అవగాహన



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 15** పోషణ మాసం మహోత్సవాలను పురస్కరించుకొని సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం రాయికల్ మండలం దావనపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ మాలవత్ ప్రసాద్, ఉప సర్పంచ్ రవి, సూపర్వైజర్ అనూహ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తల్లులు తీసుకోవాల్సిన పోషకాహారం పై అవగాహన కల్పించారు. వేడి ఆహారం పై అవగాహన కలిగించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన సమతుల్యత ఆహారం దాని ప్రాముఖ్యతను వివరించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు రోజా, నాగరత్న, సంధ్యారాణి, ఆయమ్మ అమృత, తల్లులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తార్నాక లేబర్ అడ్డాలో గణనాథుడికి ప్రత్యేక పూజలు



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 15**: తార్నాక లేబర్ అడ్డాలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి బీజేపీ జిల్లా నాయకులు మల్లికంటి వీరన్న, రమాదేవి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేబర్ అడ్డా నాయకులు రాజు, వెంకన్న, దసరాత్, రవి, నరేష్, మహేష్, మల్లయ్య, శీను, మల్లికంటి మహేష్, మణికంఠ తదితరులు పాల్గొని గణనాథుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గణేష్ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## శ్రీ శ్రీనివాస కాలనీ గణపతి పూజలో పాల్గొన్న- కాలనీ కమిటీ నాయకులు

-గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలి- మాణిక్ రెడ్డి
- విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించాలి - ప్రభాకర్ రెడ్డి



**హయత్ నగర్ మన వార్త మిర్రర్ ప్రతినిధి**హయత్ నగర్ శ్రీ శ్రీనివాస కాలనీ గణపతి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ శ్రీనివాస కాలనీ కమిటీ నాయకులు గౌరవ అధ్యక్షులు మాణిక్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నర్సిరెడ్డి, జంగయ్య గౌడ్ గణపతి పూజలో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించే శ్రీ గణపతి స్వామి వారి ఆశీస్సులు ప్రతి కుటుంబం పై ఎల్లప్పుడూ ఉండాలని భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించి ప్రతి ఇంట సుఖసంతోషాలు, ఆరోగ్య, ఐశ్వర్యాలతో నిండాలని కోరారు